రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

సంబంధిత అధికారులను ఆదేశించిన వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్. చిత్రంలో ఎస్పీ నారాయణరెడ్డి, ఉన్నతాధికారులు

వికారాబాద్, సెప్టెంబర్ 28 : రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తగు జాగ్రత్త చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులను వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జాతీయ రహదారులపై అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని.. వీటి నివారణకు పోలీసు, రవాణా, జాతీయ రహదారుల శాఖలు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద స్థలాలను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసు, రెవెన్యూ, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, పంచాయతీ కార్యదర్శి, మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్, ఆర్‌అండ్‌బీ, జాతీయ రహదారుల ఇంజినీర్లను భాగస్వామ్యం చేస్తూ కమిటీ వేయాలన్నారు. ఈ కమిటీల ఆధ్వర్యంలో ప్రమాద స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాల్లో మరణించిన బాధిత కుటుంబాలకు మార్గదర్శకాలకు అనుగుణంగా నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్ సూచించారు. ఘటనా స్థలంలో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు తరలించడం, అత్యవసరమైన సేవలందించినవారిని గుర్తించి వారికి ప్రోత్సాహకాలు ఇలన్నారు. పరిగి, కొడంగల్ పోలీస్, రవాణా, జాతీయ రహదారుల అధికారులు సంయుక్తంగా ప్రమాదకర స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రమాదాలకు గల కారణాలను స్పష్టంగా తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారికి గ్రామాల నుంచి కలిపే అనుసంధాన రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించాలని, అవసరమైన స్థలాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించేవారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. సమావేశంలో తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, జిల్లా రవాణా అధికారి వెంకట్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ ఉమేశ్, ఆర్‌అండ్‌బీ ఇన్‌చార్జి ఈఈ శ్రీధర్‌రెడ్డి, తాండూరు, వికారాబాద్, కొడంగల్, పరిగి డీఎస్పీలు, ఎక్సైజ్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా శనివారం వికారాబాద్ కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రతీక్‌జైన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్లో అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవ కార్యక్రమాల జాబితా, సీనియర్ సిటిజన్ మెయింటెనెన్స్ ఆర్డీవో ట్రిబ్యునల్, కలెక్టర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ విధివిధానాలున్నాయి. ఆవిష్కరణలో ఎస్పీ నారాయణ రెడ్డి, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా పోలీసు, అధికారులున్నారు.

అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న రెవెన్యూ సిబ్బంది

అక్రమ కట్టడాల కూల్చివేత

- కబ్జా చెర వీడిన రూ.30కోట్ల ప్రభుత్వ భూమి
- ఐదెకరాల భూమిని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 28 : ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే జైలుకు పంపిస్తామని తహసీల్దార్ గౌతమ్‌కుమార్ హెచ్చరించారు. మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామ శివారులోని కోట్ల విలువైన సర్వే నం.510/పీలోని 5 ఎకరాల ప్రభుత్వ భూమిని రాత్రికి రాత్రే కబ్జా చేసి, ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్(ఫ్రీ కాస్ట్ వాల్‌ను) నిర్మించి అందులో గదులు నిర్మిస్తున్నారని స్థానిక ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు తహసీల్దార్ గౌతమ్‌కుమార్ శుక్రవారం మండల గిర్దావర్ సుజిత్‌రెడ్డి, సర్వేయర్ జలజలను విచారణ చేసి వెంటనే ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆదేశించారు. శనివారం రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. సర్వే నం.261లోని పట్టా భూమి పేరు చెప్పి ప్రభుత్వ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి కబ్జా చేసి, చుట్టూ ఫెన్సింగ్ వేసి, గదులు నిర్మించి, లే అవుట్ వేసి ప్లాట్లుగా అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని నిర్ధారించుకున్న రెవెన్యూ అధికారులు ఆ భూమి చుట్టూ వేసిన అక్రమ నిర్మాణాలు ఫ్రీ కాస్ట్ ఫెన్సింగ్‌ను, గదులను జేసీబీ సహాయంతో కూల్చివేశారు. అనంతరం ప్రభుత్వ భూమి సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. బాధ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేశామని.. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తాని తహసీల్దార్ హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వికారాబాద్ : లోక్‌అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్‌రెడ్డి

రాజీమార్గమే రాచమార్గం

- లోక్ అదాలత్ ద్వారా 2,740 కేసులు పరిష్కారం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్‌రెడ్డి

వికారాబాద్, సెప్టెంబర్ 28 : రాజీ మార్గమే రాచమార్గమని, క్రిమినల్ కేసులను సైతం రాజీ చేసుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 2740 కేసులు రాజీ అయ్యాయి. ఈ సందర్భంగాశ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. తక్కువ సంఖ్యలో న్యాయ సంస్థలు ఉన్నందున సివిల్ కేసుల్లో కాలయాపన జరుగుతున్నదన్నారు. రాజీ పడదగ్గ కేసులను పరిష్కరించుకుంటే పై కోర్టులకు వెళ్లే అవకాశం ఉండదన్నారు. ఇరు వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందన్నారు. వాహనాల ప్రమాదం జరిగి వ్యక్తికి గాయాలై చనిపోతే.. కుటుంబ సభ్యులు కేసు వేస్తే ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను ఇప్పించి లోక్ అదాలత్‌లో పరిష్కరించవచ్చని పేర్కొన్నారు. న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో కక్షిదారులకు ఉచితంగా న్యాయ సేవ అందిస్తారని.. స్త్రీలు, పిల్లలకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి, సంవత్సరానికి లక్ష రూపాయల కన్నా తక్కువ ఆదాయం ఉన్నవారికి అవకాశం ఉందన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారమైతే కోర్టు ఫీజు కూడా కక్షిదారులకు చెల్లించబడుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్పీ నారాయణరెడ్డి, జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిశోర్, సీనియర్ న్యాయమూర్తి డీబీ శీతల్, జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శృతిదూత, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మాధవరెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఖయ్యూం, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, సీనియర్ న్యాయవాదులు, డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ నాగరాజు పాల్గొన్నారు.

556 కేసుల పరిష్కారం

ఇబ్రహీంపట్నం : రాజీమార్గానికి మించిన రాచమార్గం మరొక్కటి లేదని ఇబ్రహీంపట్నం సీనియర్ సివిల్‌జడ్జి శ్రీదేవి అన్నారు. ఇబ్రహీంపట్నం కోర్టు ఆవరణలో శనివారం జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో భాగంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 556 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ.. కక్షిదారులు రాజీమార్గాన్ని ఎంచుకుంటే సమయం ఆదా అవుతుందన్నారు. ఇరుపక్షాలకు సత్వర న్యాయం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి యశ్వంత్‌సింగ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

రాజీ కుదుర్చుకునేందుకు..

చేవెళ్ల టౌన్ : కక్షిదారులు కేసులను రాజీ కుదుర్చుకునేందుకు లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య, జూనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్, రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి సాంబశివరావు అన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం చేవెళ్లలోని కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో మొత్తం 1182 కేసులు పరిష్కరించగా, రూ.22,21,351లను ఫైన్‌గా వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అరవింద్ కిరణ్, చేవెళ్ల ఏసీపీ కిషన్, చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం, చేవెళ్ల సీఐ భూపాల్‌శ్రీధర్, ఏఎస్ఐ చందర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి

చేవెళ్లటౌన్ : మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

పేదల ఇండ్లు కూల్చడం దారుణం

మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్, సెప్టెంబర్ 28 : కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మండిపడ్డారు. శనివారం మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మూసీ సుందరీకరణ పేరుతో పరివాహక ప్రాంతంలో ఇండ్లను కూల్చుతూ, పేదలను భయభ్రాంతులకు గురి చేయడం ప్రభుత్వానికి తగదని విమర్శించారు. వారు స్థలాలను కొనుగోలు చేసి అధికారుల అనుమతులతో ఇండ్లు నిర్మించుకున్నారన్నారు. పేదల బతుకులను బజారున పడేయొద్దన్నారు. దశాబ్దాల క్రితమే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో చేపట్టిన నిర్మాణాలను అధికారులు ఎందుకు ఆపలేదని.. ఆ ఇండ్లకు నీటి, విద్యుత్, ట్యాక్స్‌లు ఎందుకు వసూలు చేశారని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంతంలో దాదాపు 15 వేల మంది పేదల ఇండ్లు పోతున్నాయని, వారికి సమయమిచ్చి ప్రత్యామ్నాయం చూపించిన తర్వాతే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూలుస్తున్న అధికారులు.. హిమాయత్‌సాగర్, గండిపేట్, దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో అక్రమంగా నిర్మించుకున్న పెద్ద నాయకుల ఇండ్లను ఎందుకు కూల్చడంలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలు, చర్యలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటుందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ వీరయ్య, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, నాయకులు పాల్గొన్నారు.

ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

- డ్యూటీలో ఉండగా తన తుపాకీతో కాల్చుకున్న కానిస్టేబుల్
- రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఘటన

బాలకృష్ణగౌడ్(ఫైల్)

ఆదిబట్ల, సెప్టెంబర్ 28 : మనస్తాపంతో ఓ ఏఆర్ కానిస్టేబుల్ తన తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో శనివారం తెల్లవారుజామున జరిగింది. ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. మంచాల గ్రామానికి చెందిన దూసరి బాలకృష్ణగౌడ్(28) రాచకొండ కమిషనరేట్ అంబర్‌పేటలో ఏఆర్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. గత కొంతకాలంగా కొంగరకలాన్‌లో ఉన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాపాలాదారుగా విధులు నిర్వహిస్తున్నాడు. అతడు కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బాత్‌రూంలోకి వెళ్లి తన తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెండు సంవత్సరాల క్రితం కూడా ఆత్మహత్యకు పాల్పడటంతో ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. మృతుడి తండ్రి సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించామని సీఐ తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు, ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్ఐ వెంకటేశ్ సందర్శించారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రొ.జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ శాస్త్రవేత్తలు

కొత్తూరు, సెప్టెంబర్ 28 : పత్తి పంటలో యాజమాన్య పద్ధతులు పాటించి చీడపీడల నుంచి కాపాడుకోవాలని ప్రొ.జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. మండల పరిధిలోని రెడ్డిపాలెంలో పంటలను వారు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధిక వర్షాల కారణంగా పత్తి మడుల్లో నీరు నిండుకుందన్నారు. ఆ నీటిని అక్కడి నుంచి తీసివేయాలని సూచించారు. రసం పీల్చు పురుగులు, వడల తెగులు, బ్యాక్టీరియా తెగులు ఆశించిందని చెప్పారు. వ్యవసాయ అధికారులను సంప్రదించి తగిన క్రిమి సంహారక మందులు వాడాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఏవో గోపాల్, ఏఈవోలు పాల్గొన్నారు.

రెడ్డిపాలెంలో పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని సూచిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

గ్రంథాలయ సంస్థ వికారాబాద్ జిల్లా చైర్మన్‌గా రాజేశ్‌రెడ్డి

రాజేశ్‌రెడ్డికి నియామకపత్రం అందజేస్తున్న కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 28 : గ్రంథాలయ సంస్థ వికారాబాద్ జిల్లా చైర్మన్‌గా బొంరాస్‌పేట మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శేరి రాజేశ్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈమేరకు కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను శనివారం రాజేశ్‌రెడ్డికి అందజేశారు. రాజేశ్‌రెడ్డిని తిరుపతిరెడ్డి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, పార్టీ నాయకులు రాంచంద్రారెడ్డి, వెంకట్రాములుగౌడ్, నర్సింహులునాయుడు తదితరులు సన్మానించారు. తనను గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌గా నియమించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డికి రాజేశ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బొంరాస్‌పేట మండలానికి జిల్లాస్థాయి నామినేటెడ్ పదవి లభించడంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

అనంతగిరి అడవిని సందర్శించిన ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ సువర్ణ తదితరులు

అటవీ శాఖ పనుల పరిశీలన

వికారాబాద్, సెప్టెంబర్ 28 : జిల్లాలో జరుగుతున్న అటవీ శాఖ పనులను ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, క్యాంప్ డాక్టర్ సువర్ణ శనివారం సమీక్షించారు. పరిగి రేంజ్‌లోని జాఫర్‌పల్లి అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌ను సందర్శించి అందులో చేయవలసిన పనులపై సూచనలిచ్చారు. అనంతగిరిలోని ఏకో టూరిజం అభివృద్ధి పనులను చూసి నగర వన యోజన కింద మరిన్ని పనులను చేయాలని సూచించారు. అనంతరం కోట్‌పల్లి రిజర్వాయర్‌ను సందర్శించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో జ్ఞానేశ్వర్, ఫారెస్టురేంజ్ ఆఫీసర్లు, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ అరుణ ఉన్నారు.

రుణమాఫీ నిర్ధారణ కార్యక్రమానికి హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహులు

రుణమాఫీ కోసం ఆందోళన చెందొద్దు

జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహులు

కొత్తూరు, సెప్టెంబర్ 28 : రుణమాఫీ కోసం రైతులు ఆందోళ చెందొద్దని అర్హులందరికీ రుణమాఫీ చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహులు చెప్పారు. కొత్తూరు మండలంలోని రెడ్డిపాలెంలో నర్సింహులు శనివారం పర్యటించి రుణమాఫీ కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వివరించారు. నిర్ధారణ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నామని.. అనంతరం మరో విడుత రుణమాఫీ జరుగుంతుదని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఏడీఏ రాజారత్నం, మండల వ్యవసాయ అధికారి గోపాల్, ఏఈవోలు పాల్గొన్నారు.

మహిళ హత్య

షాద్‌నగర్, సెప్టెంబర్ 28 : ఓ మహిళను హత్యచేసి మృతదేహాన్ని మూటగట్టి పడేసిన ఘటన షాద్‌నగర్‌లో శనివారం వెలుగుచూసింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. చౌదరిగూడ మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన కన్నా భాగ్యలక్ష్మి(40), వెంకటయ్య భార్యాభర్తలు. వీరికి కుమారుడు, కూతురు ఉన్నారు. స్థానికంగా ఉంటూ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం భాగ్యలక్ష్మి భర్తతో గొడవపడి షాద్‌నగర్‌లోని అంబేద్కర్ కాలనీలో తన పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్నది. రోజువారీగా కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నది. ఈ క్రమంలో శనివారం ఉదయం పట్టణంలోని శ్రీనివాస కాలనీలో భాగ్యలక్ష్మి ఓ సంచిలో శవమై కనిపించింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. గుర్తు తెలియని వ్యక్తులు హత్యచేసి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. భాగ్యలక్ష్మి చెవులకున్న కమ్మలను బలంగా తీయడంతో ఆమె చెవులకు తీవ్రగాయమైనట్లు పోలీసులు గుర్తించారు. వేరే ప్రాంతంలో హత్య చేసి ఈ కాలనీలో పడేశారా? లేదా పరిసర ప్రాంతాల్లో హత్య చేశారా? హత్యకు గల కారణాలు ఏమిటీ? అనే అంశాలపై ఆరా తీస్తున్నామని, క్లూస్ టీం ద్వారా తనిఖీలు చేశామని ఏసీపీ రంగస్వామి తెలిపారు. సంఘటనపై షాద్‌నగర్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

గ్రామపంచాయతీలకు రూ.7.48కోట్ల ఆర్థికసంఘం నిధులు విడుదల

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 28 : గ్రామపంచాయతీలకు రాష్ట్ర ఆర్థికసంఘం నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా పంచాయతీరాజ్ అధికారి సురేశ్‌మోహన్ శనివారం తెలిపారు. జిల్లాలోని పంచాయతీలకు రూ.7,48,71,805 విడుదల చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 3,116 గ్రామపంచాయతీల సిబ్బందికి రూ.3.13 కోట్ల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. గత కొంతకాలంగా నిధుల కొరతతో ఇబ్బందిపడుతున్న 10 గ్రామపంచాయతీలకు ట్రాక్టర్ లోన్, బ్యాంకు రుణాలు, బకాయి కిస్తీలు కట్టడానికి రూ.3.11 లక్షలు విడుదల చేశారన్నారు. అదే తరుణంలో 446 గ్రామపంచాయతీలకు విద్యుత్ బకాయిలు చెల్లించడానికి రూ.1.40 కోట్లు విడుదల చేశారన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా 3వేలలోపు జనాభా కలిగిన గ్రామపంచాయతీలకు రూ.50వేల చొప్పున, 3వేల జనాభా నుంచి 8వేల జనాభా గ్రామపంచాయతీలకు రూ.75వేల చొప్పున, 8వేలకు పైగా జనాభా కలిగిన గ్రామపంచాయతీలకు రూ.లక్ష చొప్పున విడుదల చేశారన్నారు. విడుదల చేసిన నిధులను గ్రామపంచాయతీల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. ఈ నిధులను గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేకాధికారులు వెనువెంటనే సిబ్బందికి జీతాలు చెల్లించాలని, ప్రత్యేక కార్యాచరణ చేపట్టి నిధులను ఖర్చు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

విదేశీ భాషల డిప్లామా కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 28: ఓయూ పరిధిలోని విదేశీ భాషల డిప్లామా కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్రెంచ్, జర్మన్ భాషల్లో జూనియర్, సీనియర్ డిప్లామా కోర్సుల రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 9తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 16వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. పరీక్షలను ఏప్రిల్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

దూరవిద్య కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

పీజీఆర్ఆర్‌సీడీఈ ద్వారా అందించే వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను వచ్చే నెల 5 నుంచి, పీజీడీసీఏ మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, అడ్వాన్స్‌డ్ డిప్లామా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ మొదటి సెమిస్టర్ మెయిన్ పరీక్షలను వచ్చే నెల 16నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు మండల విద్యార్థుల ఎంపిక

యాచారం, సెప్టెంబర్28: జిల్లా స్థాయి అండర్-14 క్రికెట్ పోటీలకు మండలానికి చెందిన మనోజ్, వినయ్, చరణ్, అఖిల్ అనే నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన మారుమూల గ్రామాల విద్యార్థులు. గ్రామ, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికవడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటి జిల్లా స్థాయికి ఎదిగిన యాచారం ఉన్నత పాఠశాల విద్యార్థి మనోజ్, వినయ్ నందివనపర్తి ఉన్నత పాఠశాలకు చెందిన చరణ్, మేడిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన అఖిల్ అనే విద్యార్థులను యాచారం పిజికల్ డైరెక్టర్ మల్లేష్ శనివారం కలిసి అభినందించారు. అక్టోబర్ 2న గుర్రంగూడ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించే జిల్లా స్థాయి అండర్-14 క్రికెట్ పోటీలలో విద్యార్థులు మనోజ్, వినయ్, చరణ్, అఖిల్‌లు పాల్గొంటారని ఆయన తెలిపారు. జిల్లా స్థాయి క్రీడా పోటీల్లోనూ విద్యార్థులు సత్తా చాటి మండలానికి, పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో క్రికెట్ ఆడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మేడిపల్లి పీడీ భాస్కర్, నందివనపర్తి పీడీ శ్రీనివాస్, వాలీబాల్ కోచ్ శంకర్, క్రీడాకారులు ఉన్నారు.

క్రీడాకారులతో ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్‌లు

యువతపైనే దేశ భవిష్యత్తు

తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ సుబ్బరామిరెడ్డి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28 : దేశ భవిష్యత్తు నేటి యువతపైనే ఆధారపడి ఉందని తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డిప్యూటీ సూపరింటెండెంట్ సుబ్బరామిరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కొన్ని శక్తులు యువతను లక్ష్యంగా చేసుకుని మాదక ద్రవ